


18వ వసంతంలోకి...
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఎన్టీఆర్ - కృష్ణా
ఆదివారం 22 డిసెంబర్ 2024 పేజీలు 8

## సాగర్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్‌గా కోట వీరబాబు ఎన్నిక

8లో



## ఘనంగా జగన్ జన్మదిన వేడుకలు

వివరాలు 5లో...










## సెయింట్ జాన్స్ స్కూల్‌లో జాతీయ గణిత దినోత్సవ సంబరాలు

**బంటుమిల్లి మేజర్ న్యూస్ :** సెయింట్ జాన్స్ స్కూల్ లో జాతీయ గణిత దినోత్సవ సంబరాలు ముందుగా శనివారం ఘనంగా నిర్వహించారు. 2012 ఫిబ్రవరి 26 మద్రాస్ విశ్వవిద్యాలయంలో జరిగిన రామానుజన్ 125వ జయంతి ప్రారంభ వేడుకల్లో అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ రామానుజన్ పుట్టినరోజును జాతీయ గణిత దినోత్సవంగా ప్రకటించారు. డిసెంబర్ 22న దేశవ్యాప్తంగా ప్రతి సంవత్సరం రామానుజన్ పుట్టినరోజు సందర్భంగా ఈ జాతీయ గణిత దినోత్సవం జరుపుకుంటున్నాం. పాఠశాల డైరెక్టర్ సాబుజాన్ మాట్లాడుతూ సంఖ్యాశాస్త్రంలో రామానుజన్ చేసిన విశేష కృషికి గుర్తింపుగా భారత ప్రభుత్వ పాలన సంవత్సరంలో రామానుజన్ 75వ జన్మదిన విడుదల చేయడమే కాకుండా 125వ జయంతి సందర్భంగా 2012 జాతీయ గణిత శాస్త్ర సంవత్సరంగా ప్రకటించింది 2017 లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చిత్తూరు జిల్లాలోని కుప్పంలో రామానుజన్ పార్కు ప్రారంభించారు అనే వివరించారు. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు రవి గోపాల్ ధనరాజు, ఇతర ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### బాబా వారి దీవెనలు పొందిన రామారావు



**ఏ.కొండూరు, మేజర్ న్యూస్:** మండలంలోని చీమలపాడు గ్రామానికి చెందిన టిడిపి నియోజకవర్గ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి మేకల రామారావు( జాన్) జన్మదిన వేడుకలు సందర్భంగా శనివారం స్థానిక ఏ ఏ ఎం టి కే దర్బార్ కు సందర్శించి దర్బార్ పీఠాధిపతి మహమ్మద్ ఖాజా మోహియుద్దీన్ షా తాజ్ ఖాదరి బాబా వారి దీవెనలు పొందారు. ఈ సందర్భంగా రామారావుకు ఖాజా బాబా శాలువతో సత్కరించారు. అనంతరం జాన్ కుటుంబ సభ్యులు అందరూ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ల అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని దీవించారు. చీమలపాడు టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు బెజవాడ శంకర్, టిడిపి నాయకులు జంగా కిషోర్, జంగా స్టాలిన్,షేక్ ఆదం షరీఫ్, పలువురు రామారావుకు శుభాకాంక్షలు తెలిపారు.

### బెల్ట్ షాపులపై ఎక్సైజ్ సీఐ గురవయ్య మెరుపు దాడులు



**జగ్గయ్యపేట, మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని జగ్గయ్యపేట, వత్సవాయి మండలాలలోని వివిధ గ్రామాలలో ఎన్టీఆర్ జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఆఫీసర్ ఎస్. శ్రీనివాసరావు వారి ఆదేశాలు మేరకు జగ్గయ్యపేట ఎక్సైజ్ సీఐ బి.గురవయ్య వారి ఆధ్వర్యంలో వారి సిబ్బంది బెల్ట్ షాపులపై మెరుపు దాడులు దాడులు నిర్వహించడం జరిగింది.16 సెప్టెంబర్ 24 నుంచి 20 డిసెంబర్ 24 వరకు 78 బెల్ట్ షాపులపై కేసులు నమోదు చేసి, 80 మంది బెల్ట్ షాపు నిర్వాహకులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి 339 లీటర్ల అక్రమ మద్యాన్ని స్వాధీనం చేసు కోవటం జరిగింది అని జగ్గయ్యపేట ఎక్సైజ్ సిఐ బి గురవయ్య తెలియజేశారు. అదేవిధంగా తెలంగాణ ప్రాంతం నుంచి ఎన్డిపిఎల్ (సుంకం చెల్లించని మద్యం) జగ్గయ్యపేటకు అక్రమంగా రవాణా చేయుచున్న నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుండి నాలుగు ద్విచక్ర వాహనాలను స్వాధీనపరచు కొనడమైనది అని తెలిపారు. 58 మంది బెల్టు షాపు నిర్వాహకులను సంబంధిత మండల రెవెన్యూ ఆఫీసర్ వద్ద బైండోవర్ చేయడం జరిగిందని అన్నారు. బైండోవర్ ఉల్లంఘించిన ఇద్దరు వ్యక్తులకు ఒక్కొక్కరికి పదివేల రూపాయల చొప్పున జగ్గయ్యపేట ఎమ్మార్వో జరిమానా విధించగా వారి వద్ద నుండి సదరు జరిమానాలను ప్రభుత్వ ఖజానాకు చలానా ద్వారా కట్టించడమైనదని ఆయన తెలిపారు. జగ్గయ్యపేట ఎక్సైజ్ స్టేషన్ సర్కిల్ పరిధిలో ఎవరైనా తెలంగాణ మద్యం విక్రయించిన అదేవిధంగా బెల్ట్ షాపులు నిర్వహించిన ఎక్సైజ్ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జగ్గయ్యపేట ఎక్సైజ్ సిఐ బి.గురవయ్య హెచ్చరించారు.

# సూర్య ఘర్‌లో ఆర్థిక స్వావలంబన వెలుగులు



**విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్ :** దేశ ప్రధాని, రాష్ట్ర ముఖ్యమంత్రి దార్శనికతకు అనుగుణంగా జిల్లాలోని ప్రతి ఇంటా సూర్యఘర్‌తో ఆర్థిక స్వావలంబన వెలుగులు నిండాలని, పథకాన్ని సద్వినియోగం చేసుకొని భావితరాలకు ఆరోగ్యకర పర్యావరణాన్ని వారసత్వ సంపదగా అందిద్దామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. శనివారం నగరంలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో డీఆర్‌డీఏ, విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో గ్రామీణ, పట్టణ స్వయం సహాయక సంఘాల మహిళలకు పీఎం సూర్యఘర్ పథకంపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ సూర్యఘర్ పథకం ద్వారా అధిక రాయితీతో చాలా తక్కువ పెట్టుబడితో ఉచితంగా సౌర విద్యుత్‌ను పొందవచ్చని.. దీనివల్ల కుటుంబాలకు ఆర్థికంగా చేయూత లభించడంతో పాటు పర్యావరణ సమస్యలకు అడ్డుకట్ట వేయొచ్చన్నారు. 25 ఏళ్ల కాలంలో పథకం ద్వారా 1000 బిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి ద్వారా 720 మిలియన్ టన్నుల మేర కార్బన్ డై ఆక్సైడ్ ఉద్గారాలను తగ్గించవచ్చంటే.. పర్యావరణం పరంగా ఈ పథకం ద్వారా ఎంత మేలు జరుగుతుందో, భూతాపానికి ఏమేరకు అడ్డుకట్ట పడుతుందో అర్థం చేసుకోవచ్చన్నారు. రూ. 2 లక్షల విలువైన 3 కేడబ్ల్యు సోలార్ ప్యానెల్‌ను రూ. 78 వేల రాయితీతో ఇంటి పైకప్పుపై ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. రూ. 20 వేలు లబ్ధిదారు వాటాపోను మిగిలిన మొత్తాన్ని తక్కువ వడ్డీతో బ్యాంకు రుణంగా పొందొచ్చన్నారు. నాలుగైదేళ్లలోనే పెట్టిన పెట్టుబడి తిరిగి వస్తుందని, దాదాపు 20 ఏళ్ల పాటు ఉచితంగా విద్యుత్ పొందొచ్చన్నారు. మన అవసరాలకు సరిపడా మిగిలిన సౌర విద్యుత్‌ను గ్రిడ్‌కు ఇవ్వడం ద్వారా యూనిట్‌కు రూ. 2.09 ఆదాయం పొందొచ్చని, ఈ విధంగా గత మూడు నెలల్లో జిల్లాలో 500 సూర్య ఘర్ కనెక్షన్లకు విద్యుత్ సంస్థలు రూ. 22 లక్షలు చెల్లించాయని వివరించారు. ప్రస్తుతం జిల్లాలో 601 సూర్యఘర్ కనెక్షన్లు ఉన్నాయని.. వీటిని రెండు లక్షలకు చేర్చి పథకం అమల్లో జిల్లాను నెం.1గా నిలపాలని, ఇందులో పొదుపు విలువ, రూపాయి విలువ తెలిసిన స్వయం సహాయక సంఘాల మహిళా శక్తి కీలక భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అధికార యంత్రాంగం పరంగా అన్ని విధాలా సహాయసహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఓ చిన్న మొక్కే మహావృక్షంగా ఎదుగుతుందని.. మీరు వేసే ఓ చిన్న అడుగే సుసంపన్న సమాజ స్థాపనకు దోహదం చేస్తుందన్నారు. 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్ పొందుతున్న ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు సూర్య ఘర్ పథకం కింద ఉచితంగా సౌర విద్యుత్ ప్యానెళ్ల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని అన్నారు. సొంత ఇల్లు ఉండి, కరెంట్ కనెక్షన్ ఉన్నవారెవరైనా www.pmsuryaghar.gov.in ద్వారా సులభంగా రిజిస్ట్రేషన్ చేయించుకోవచ్చని.. సమీప సచివాలయం లేదా విద్యుత్ కార్యాలయం వంటివాటిని సంప్రదించి కూడా వారి సహాయంతో రిజిస్ట్రేషన్ చేయించుకోవచ్చని వివరించారు. ప్రతిఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచించారు. కార్యక్రమంలో భాగంగా సూర్యఘర్ పథకం కింద రిజిస్ట్రేషన్ చేయించుకునేందుకు ప్రత్యేక స్టాళ్లను ఏర్పాటు చేశారు. పీపీటీ ద్వారా పథకం గురించి క్షుణ్నంగా వివరించారు. పథకానికి సంబంధించి మహిళలు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. కలెక్టర్ లక్ష్మీశ.. బ్యాంకులతో పాటు వివిధ శాఖల అధికారులతో కలిసి పథకం ప్రయోజనాలను వివరించే పోస్టర్లను ఆవిష్కరించారు. ప్రత్యేక కళాకారుల బృందం పథకం ప్రయోజనాలను వివరించడం ఆకట్టుకుంది. కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ శుభం నోఖ్వాల్, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈ ఎ.మురళీమోహన్, సూర్యఘర్ నోడల్ అధికారి ఎం.భాస్కర్, లీడ్ బ్యాంక్ యూబీఐ డిప్యూటీ రీజనల్ హెడ్ ఐఎస్ఎస్ మూర్తి, యూసీడీ పీవో వెంకటరత్నం, మెప్మా పీడీ సాయిబాబు, ఎల్‌డీఎం కె.ప్రియాంక, డీపీవో పి.లావణ్య కుమారి, ఎస్‌బీఐ రీజనల్ మేనేజర్ నవీన్, కెనరా బ్యాంకు డివిజనల్ మేనేజర్ వినీత, ఇండియన్ బ్యాంక్ డిప్యూటీ ఆర్ఎం రామారావు, కేడీసీసీ జీఎం రంగబాబు, బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్ఎం బంగార్రాజు, స్వయం సహాయక సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పేదలను ఆరోగ్యపరంగా ఆదుకునేందుకు కృషి



**పామర్రు డిసెంబర్ 21 మేజర్ న్యూస్ :** అనారోగ్యం పాలైన పేదలను ఆదుకోవడంలో తమకూటమి ప్రభుత్వం ముందుంటుందని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. పామర్రు లోని పార్టీ కార్యాలయంలో శనివారం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి విడుదలైన ఆర్థిక సహాయం చెక్కులను బాధితులకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్థికంగా బలహీన వర్గాలకు చెందిన ప్రజలు ఆర్థిక ఇబ్బందులతో అనారోగ్యానికి గురై చికిత్స చేయించుకున్న అనంతరం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఈ నిధులను విడుదల చేయించినట్లు చెప్పారు. పేద ప్రజలు ఆర్థిక ఇబ్బందులకు తోడు ఇటువంటి అనారోగ్య పరిస్థితుల్లో చికిత్సకై తీవ్ర ఇబ్బందులకు గురికావడం తమను కలిచివేస్తోందన్నారు. ఇందులో కొంతమంది ముందుగా ఆసుపత్రుల లో చికిత్స పొందుతున్న విషయాన్ని తమ దృష్టికి తీసుకురాగా నలుగురికి నేరుగా ఆసుపత్రులకే ఆర్థిక సహాయం అందే లా ఏర్పాటు చేశామన్నారు. కాగా గత ప్రభుత్వంలో ఏనాడూ అనారోగ్యానికి గురైన వారిని ఆదుకోలేదని, నాయకులు దోచుకోవడం, దాచుకోవడానికి పరిమితమయ్యారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే విమర్శించారు. తమ ప్రభుత్వం పేదల పక్షపాత ప్రభుత్వమని దీనిలో భాగంగానే అవసరమైన వారికి ఆర్థిక సహకారాన్ని ముఖ్యమంత్రి అందిస్తున్నారన్నారు. గత ఆరు నెలల కాలంలోనే కోటి రూపాయలకు పైగా ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ప్రత్యేకంగా పామర్రు నియోజకవర్గానికి నిధులను అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చెక్కుల రూపంలో ఎనిమిది మంది లబ్ధిదారులకు రూ.16,74,839 లు, నలుగురికి ఆసుపత్రులకు నేరుగా నగదును అందించేదుకు ఎల్ఓసి రూపంలో 11,23,896 రూపాయలు మొత్తం 20,98,735 రూపాయలను మంజూరు చేయించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. తోట్లవల్లూరు మండలం బొద్దపాడు గ్రామానికి చెందిన కాగిత పద్మకు 2,47,369 రూపాయలు, పామర్రు మండలం పామర్రుకు చెందిన పరసా నాగ కిషోర్ కుమార్‌కు పది లక్షల రూపాయలు, కొండిపర్రు గ్రామానికి చెందిన మట్ట హనుమంతరావుకు 30 వేల రూపాయలు, జమీ గొల్వేపల్లి గ్రామానికి చెందిన యలమంచిలి రాజగోపాలరావుకు రూ.1,15,396లు, చేదుర్తిపాటి అబ్రహాంకు రూ.35,900లు, కొమరవోలు గ్రామానికి చెందిన దంగేటి రాజేశ్వరరావుకు 20వేల రూపాయలు, కురుమద్దాలి గ్రామానికి చెందిన దేసు ఆకాష్ కు రూ.82,500లు, పెదపారుపూడి మండలం వెంట్రప్రగడ గ్రామానికి చెందిన వెలగలపూడి శ్రీనివాసరావుకు రూ.1,43,674లు వంతున మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే కుమార్ రాజా లబ్ధిదారులకు అందజేశారు. అలాగే మొవ్వ మండలం కాజ గ్రామానికి చెందిన యార్లగడ్డ లోకేష్ కు 6,03,896లు,గయ్యంకి గ్రామానికి చెందిన మునిపల్లి సోమేశ్వరరావుకు నాలుగు లక్షలు, పమిడిముక్కల మండలం వీరంకి గ్రామానికి చెందిన అరవ కోటేశ్వరమ్మకు రూ.60వేలు, మామిళ్ళపల్లి శివారు గండ్రపువాని గూడెం కు చెందిన కొడాలి వరలక్ష్మికి రూ.60వేలు వంతున ఆసుపత్రులకు ఎల్ఓసి లను పంపించినట్లు కుమార్ రాజా తెలిపారు. ఈ కార్యక్రమంలో పామర్రు డిసి చైర్మన్ కొసరాజు వెంకటేశ్వరరావు, పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి జయంతి వేడుకలు



**గన్నవరం, డిసెంబర్ 20, మేజర్ న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి 52 వ జయంతి కార్యక్రమం శనివారం గన్నవరం వైస్సార్సీపీ నియోజకవర్గం కార్యాలయంలో గన్నవరం జడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమం లో గన్నవరం మండల వైస్ యంపి పి సాతులూరి నాగరాజా కుమారి, ఎంపీటీసీ దూడ్ల స్వర్ణ, తిరివిది రవి, వైస్సార్సీపీ జిల్లా మహిళా కార్యదర్శి సురెడ్డి మాణిమ్మ, నాయకులు నరసింహ రెడ్డి, సామల ఆంజనేయులు, మర్లపాలెం అంజనేయులు మాట్లాడారు. అనంతరం రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు సేవా కార్యక్రమాలు పిలుపు లో భాగంగా పేదలకు చలికాలంలో దుప్పట్లు, పంపిణి చేశారు. కేక్ ను నాయుకులు కట్ చేసి జగన్ మోహన్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలుపుతూ జయంతి వేడుక పాట పాడారు.

# ఘనంగా జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



**కృత్తివెన్ను డిసెంబర్ 21 మేజర్ న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని పల్లిపాలెం పంచాయతీ సర్పంచ్ కొల్లాటి రాజు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను సంతోషంగా జరుపుకుంటూ జగనన్నకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాజు మాట్లాడుతూ పరిపాలన విధానంలో గొప్ప మార్పులు తీసుకొచ్చిన మనసున్న మారాజు వైయస్ జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. ఈ వేడుకల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### నందిగామ పట్టణంలో..



**నందిగామ, డిసెంబర్ 21, మేజర్ న్యూస్:** పట్టణం లోని గాంధీ సెంటర్లో వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద, కంచికచర్ల పట్టణం లోని వైస్సార్ విగ్రహం వద్ద ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవ సందర్భంగా నందిగామ మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు, ఉమ్మడి కృష్ణాజిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి జగన్మోహన్ రెడ్డి గకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పేద ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం నందిగామ ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులకు ఫలాలు, రొట్టెలు పంచారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, జగన్మోహన్ రెడ్డి అభిమానులు సోషల్ మీడియా మిత్రులు, పట్టణ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

### అవనిగడ్డ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో...



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం మాజీ ఎమ్మెల్యే సింహాద్రి,మాజీ మార్కెట్ కడవకొల్లు నరసింహారావు, సింహాద్రి తనయుడు యువనేత వికాస్ లతో కలిసి సింహాద్రి భారీ కేక్ కట్ చేసి అభిమానులకు, కార్యకర్తలకు పంచిపెట్టి జగన్ మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వంతెన సెంటర్లో గల వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి, ప్రభుత్వ వైద్యశాలలోని రోగులకు రొట్టె పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిసి చింతలపూడి లక్ష్మీనారాయణ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, పులి గడ్డ సర్పంచ్ విజయభాస్కర్, మండల యూత్ కన్వీనర్ చింతలపూడి బాలు, పలువురు ప్రజాప్రతినిధులు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

### కంభంపాడు యాదవ బజార్లో...



**ఏ.కొండూరు, మేజర్ న్యూస్:** మండలంలోని కంభంపాడు యాదవ బజార్లో వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. జగన్మోహన్ రెడ్డి పేద ప్రజల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు గుర్తి కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కాలసాని నాగలక్ష్మి, మండల యూత్ అధ్యక్షులు కాలసాని చెన్నారావు, రేజా, జి వెంకన్న, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

### పామర్రు నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో ..



**పామర్రు, మేజర్ న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం పామర్రు నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో పండుగ వాతావరణంలో జరిపారు. మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్సిపి అధికార ప్రతినిధి కైలే అనిల్ కుమార్ నేతృత్వంలో పలు గ్రామాల్లో కేకులు కట్ చేసి పంపిణీ చేశారు. కైలే అనిల్ కుమార్ ముందుగా పామర్రు లోని పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను జరిపారు. ఈ సందర్భంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన తోట్లవల్లూరు మండలం తోట్లవల్లూరు గ్రామంలో కేక్ కట్ చేశారు. తర్వాత పమిడిముక్కల మండలం లోని కపిలేశ్వరపురం, వీరంకిలాకు, కృష్ణాపురం, చోరగుడి, ఐనపూరు తదితర గ్రామాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఏర్పాటుచేసిన జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలలో పాల్గొన్నారు. పెదపారుపూడి మండలంలోని ఈదులమద్దాలి, పెదపారుపూడి, వింజరంపాడు గ్రామాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని వైఎస్ జగన్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.



### జి.కొండూరులో..

**జి.కొండూరు,మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు జి.కొండూరు మండలంలోని జి.కొండూరు గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గం ఇంచార్జి జోగి రమేష్ పాల్గొని అభిమానులు ఏర్పాటు చేసిన కేకును కట్ చేసినారు. ఈ సందర్భంగా జోగి రమేష్ మాట్లాడుతూ జగనన్న మరలా ముఖ్యమంత్రిని చేసుకుంటేనే పేదవాని జీవితాల్లో ఆనందం, వెలుగులు ఉంటాయని ప్రతి ప్రతి కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందని సంక్షేమ పథకాలు పార్టీలకతీతంగా కులాలకు అతీతంగా పేదలందరికీ అందుతాయని ఈ సందర్భంగా తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి వేములకొండ తిరుపతిరావు ఎంపీపీ వేములకొండ లక్ష్మీతిరుపతమ్మ, జడ్పీటీసీ మందా జక్రధరరావు,గ్రామ సర్పంచి మండల అరుణ, మాజీ పిఎస్సిఎస్ అధ్యక్షులు వేములకొండ రాంబాబు మండల వైస్ ఎంపీపీ పుప్పాల సుబ్బారావు ,గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేములకొండ విష్ణు, మండలంలోని ఆయా గ్రామాల సర్పంచులు, పత్తిపాటి రవీంద్ర కుమార్ ,ఉమ్మడి ప్రసాదు, ఎంపీటీసీలు జంగం రామారావు చెన్నూరి సుబ్బారావు , నానవత్ శ్రీనివాసరావు,గ్రామ పార్టీ ప్రెసిడెంట్లు సీనియర్ వైసీపీ నాయకులు పెన్నం రాజేంద్రప్రసాద్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు అందరూ పాల్గొని యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.

### కంభంపాడు గ్రామంలో..




**ఏ.కొండూరు, మేజర్ న్యూస్:** మండలంలోని కంభంపాడు గ్రామంలో విద్యుత్ సబ్ స్టేషన్ సమీపంలో విజయవాడ తిరువూరు జాతీయ రహదారి పక్కన దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద శనివారం వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరం జగన్మోహన్ రెడ్డి చేసిన సేవలు గుర్తి కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ఆర్ సి పి రాష్ట్ర నాయకులు నరేడ్ల వీరారెడ్డి, సర్పంచ్ కోట పుల్లమ్మ, ఎంపీటీసీ కోట పుల్లారావు, వైఎస్ఆర్సిపి మండల యూత్ అధ్యక్షులు కాలసాని చెన్నారావు, రేజ పలువురు పాల్గొన్నారు.

# పంటలకు ఇన్సూరెన్స్ చేయించుకోండి

**టీడీపీ అధికార ప్రతినిధి అమ్మినేని జ్వాలా ప్రసాద్**



**నందిగామ, డిసెంబర్ 21, మేజర్ న్యూస్:** రైతు సోదరులు అందరూ తమ పంటలకు ఇన్సూరెన్స్ చేయించుకోవలసినదిగా టిడిపి తెలుగు రైతు అధికార ప్రతినిధి అమ్మినేని జ్వాలా ప్రసాద్ అన్నారు. శనివారం పత్రిక ప్రకటన ద్వారా తెలుపుతూ పిఎం ఎఫ్బి వై కింద కొన్ని పంటలు యొక్క ఇన్సూరెన్స్ డిసెంబర్ 16న ముగిసింది. ఇన్సూరెన్స్ చేపించుకొనని రైతులు యొక్క అభ్యర్థన మేరకు రైతు బాంధవుడైన మన ప్రియతమ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ గడువును డిసెంబర్ 31కి తేది వరకు పెంచడం జరిగింది. కావున రైతులందరూ ఈ అవకాశాన్ని వినియోగించు కొనవలసినదిగా కోరుచున్నాను. ఐసిఐసిఐ లాంబార్డ్ కంపెనీ నోటిఫైడ్ పంటలు జొన్న,మొక్కజొన్న,మిరప, వరిశనగ,మినుములు మొదలగు పంటలకు "31-12-2024" తేది వరకు ఈ అవకాశం ఉందని తెలిపారు.

## పైడమ్మ అమ్మవారిని దర్శించుకున్న, సోడిశెట్టి బాలాజీ రావు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మహిమాన్విత గ్రామ దేవత, పెదన పైడమ్మ అమ్మవారిని ప్రముఖ న్యాయవాది, బందరు నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ సోడిశెట్టి బాలాజీ రావు దంపతులు దర్శించుకున్నారు. ఆలయ ఈవో తిక్కిశెట్టి వీర వెంకట మోహన రావు బాలాజీ దంపతులను, ఆలయ మర్యాదలతో సత్కరించి తీర్థప్రసాదాలు అందించారు సోడిశెట్టి బాలాజీ రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ పైడమ్మ అమ్మవారు శక్తి స్వరూపిణి అని, అమ్మవారిని భక్తితో కొలిస్తే కోరిన కోర్కెలు తీరుతాయని, శిడి బండ్లకు బొమ్మలు కట్టి ఊరేగింపుగా ఈ ఉత్సవాల్లో మొక్కుబడులను తీర్చుకోవడం ఆనవాయితీ అని, సంతానము లేని వారు ఆలయము చుట్టూ పాణాసారము పడిన వారికి సంతాన భాగ్యం కలుగుతుందన్నారు. ఈ ఉత్సవాల 11 రోజులు అమ్మవారికి మేళతాళాలతో విద్యుత్ దీపాలంకరణలతో, పూజాది హారతులతో, దేవస్థానం వారు ఘనంగా నిర్వహిస్తున్నారన్నారు. అమ్మవారిని కొలిచి పూజించడం వల్ల సమస్త గ్రహ దోషాలు తొలగి సకల సౌభాగ్యాలు కలుగుతాయన్నారు.



### కనుమూరు సర్పంచ్‌కి నివాళులర్పించిన ఎమ్మెల్యే

**పామర్రు డిసెంబర్ 21 మేజర్ న్యూస్ :** పామర్రు మండలం కనుమూరు గ్రామ సర్పంచ్ కొడాలి సుఖవేణి ఇటీవల మృతి చెందగా శనివారం జరిగిన ఆమె పెద్దకర్మ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుఖవేణి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు జనసేన పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జి తాడిశెట్టి నరేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు దగ్గుపాటి ఫణి కుమార్, జక్కా శ్రీనివాసరావు తదితరులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## సీఎం హామీని తక్షణమే అమలు చేసిన కృష్ణాకలెక్టర్

### బాధిత కుటుంబం కళ్లల్లో ఆనందం

**మచిలీపట్నం,మేజర్ న్యూస్:** పెనమలూరు మండలం గోసాల పంచాయతీ పరిధి వైకుంటపురం గ్రామానికి చెందిన గొట్టుపల్లి నాగరాజు, రాజేశ్వరి దంపతులకు 3 సంవత్సరాల వయస్సు గల రెండో కుమార్తె తనయ కిడ్నీ, లివర్ సంబంధిత తీవ్ర జెనెటిక్ అనారోగ్య సమస్యతో బాధపడుతుండగా, శుక్రవారం ఈడుపుగల్లులో జరిగిన రెవెన్యూ సదస్సు సమావేశంలో ఈ దంపతులు ముఖ్యమంత్రిని కలిసి తమ పాపను ఆదుకోవాలని కోరగా ముఖ్యమంత్రి హామీ అమలులో భాగంగా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ శనివారం కలెక్టరేట్లో పాప వైద్యం కోసం రు.2 లక్షల రూపాయల చెక్ పాప తల్లిదండ్రులకు అందజేశారు.ఈ సందర్భంగా దంపతులు తమ కుమార్తెకు ప్రత్యేక వైద్య చికిత్స నిమిత్తం ప్రభుత్వం ద్వారా పింఛను మంజూరు చేయించాలని కలెక్టర్ ను కోరగా, వీరితో దరఖాస్తు చేయించాలని కలెక్టర్ తమ వ్యక్తిగత సిబ్బందిని ఆదేశించారు.పాపకు కిడ్నీ, లివర్ సంబంధిత జెనెటిక్ ఆరోగ్య సమస్య కారణంగా 3 సంవత్సరాల నుండి ఎదుగుదల లేక తమ కుమార్తె తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నదని, ప్రతినెల మందులు, వైద్యానికి 10 వేల రూపాయలు వ్యయం అవుతున్నదని, ఆదుకోవాలని ముఖ్యమంత్రిని కోరినట్లు పాప తల్లిదండ్రులు తెలిపారు.

## కృష్ణాడెల్టా ప్రాజెక్టు కమిటీ నూతన చైర్మనుగా

### దేవనబోయిన వెంకటేశ్వరరావు ఏకగ్రీవం



**మచిలీపట్నం, మేజర్ న్యూస్:** కృష్ణా డెల్టా ప్రాజెక్టు కమిటీ నూతన చైర్మనుగా కోడూరు డీసీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, వైస్ చైర్మనుగా నిడుమోలు డీసీ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్ శనివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మచిలీపట్నం కలెక్టరేటులో ప్రాజెక్టు కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. కృష్ణాడెల్టా ప్రాజెక్టు కమిటీ నూతన చైర్మనుగా కోడూరు డీసీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, వైస్ చైర్మనుగా నిడుమోలు డీసీ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతన చైర్మన్, వైస్ చైర్మన్ కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ని మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వీరిని అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. బాగా పనిచేసి కృష్ణా డెల్టాలో రైతాంగానికి సేవలందిం చాలని సూచించారు.తొలుత అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్, రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు వీరిని అభినందించి సత్కరించారు.

## వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్



**గన్నవరం, డిసెంబర్ 21, మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లా నియోజకవర్గ కేంద్రమైన గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా సెమీ క్రిస్మస్ ప్రపంచానికి శాంతి ప్రబోధను ప్రసాదించిన యేసుక్రీస్తు మహిమలను బోధకులు గంద్రపు సురేష్ బోధించారు. సమాజంలో నీతి విలువలతో కూడిన ప్రపంచాన్ని అందరు కోరుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమానికి వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కెవిఆర్ కిషోర్ అధ్యక్షత వహించారు ప్రపంచ శాంతి కోసం యేసు క్రీస్తు తాను సిలువను మోసారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ప్రేమ, దయ, మంచితనం ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ప్రముఖ న్యాయవాది తిరివీధి వెంకయ్య పర్యవేక్షణలో సెమీ క్రిస్మస్ కేకును పెద్దలందరూ కలిసి కట్ చేశారు. ఈ కార్యక్రమంలో నిడమర్తి నాగేశ్వరరావు, ముక్కామల సుబ్బారావు, కే ఎన్ బాబురావు పోలిమెట్ల జయరాజు తదితరులు హాజరు కాగా ప్రముఖ టీవీ గాయకులు వడ్లమూడి జయ్ కుమార్ ఆలపించిన క్రైస్తవ గీతాలు అందరినీ అలరించాయి.

# ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ అమలు భేష్..



**సుపరిపాలన లక్ష్యంగా అందిస్తున్న మెరుగైన సేవలు**

**అర్జీల పరిష్కారంలో నాణ్యతకు ప్రాధాన్యం**

**దీర్ఘకాల భూ సమస్యలకు రెవెన్యూ సదస్సుల్లో పరిష్కారం**

**డిప్యూటీ సెక్రటరీ పార్థసారథి భాస్కర్**

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** జిల్లాలో అమలవుతున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ సదస్సుల ద్వారా సమస్యలను పరిష్కరించి సుపరిపాలన అందించడం అభినందనీయమని డిపార్ట్మెంట్ ఆఫ్ అడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్, పబ్లిక్ గ్రీవెన్స్ డిప్యూటీ సెక్రటరీ పార్థసారథి భాస్కర్ అన్నారు. దేశవ్యాప్తంగా ఈనెల 19 నుంచి 24 వరకు నిర్వహిస్తున్న సుపరిపాలన వారోత్సవాలలో భాగంగా "ప్రశాసన్ గావ్ కి ఓర్' ప్రచార కార్యక్రమంలో భాగంగా జిల్లాలో అమలు జరుగుతున్న ప్రజా సమస్యల పరిష్కారానికి సంబందించిన విధానాలను పరిశీలించడంలో భాగంగా కేంద్ర పరిపాలనా సంస్కరణలు, ప్రజా ఫిర్యాదుల విభాగం డిప్యూటీ సెక్రటరీ పార్థసారథి భాస్కర్ శనివారం నగరంలోని కలెక్టరేట్ వీడియోకాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశతో సమావేశం అయ్యారు. సుపరిపాలన లక్ష్యంగా, ప్రజల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తూ ప్రభుత్వ పరంగా మెరుగైన సేవలు అందించడం అభినందనీయమని డిప్యూటీ సెక్రటరీ పార్థసారథి భాస్కర్ అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ జిల్లాలో ప్రజా సమస్యల పరి ష్కారం, పౌరులకి మెరుగైన సుపరిపాలన అందించడంలో భాగంగా ప్రతీ సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికను (పిజిఆర్ఎస్) నిర్వహిస్తూ, జవాబుదారీతనం ఉండేలా సుపరిపాలన అందిసున్నామన్నారు. జిల్లాలో నిర్వహించే పిజిఆర్ఎస్ విభాగంలో రిసెప్షన్ ఇన్ఫర్మేషన్ కౌంటర్, రిజిస్టేషన్ కౌంటర్లతో పాటు ప్రత్యేకంగా విభిన్న ప్రతిభావంతులు, వయో వృద్ధుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటు న్నామన్నారు. ప్రతీ సోమవారం నిర్వహించే పిజిఆర్ఎస్ తో పాటు అన్లైన్, ముఖ్యమంత్రి ప్రజా వేదిక, కాల్ సెంటర్, పిజిఆర్ఎస్ ఇ-మెయిల్, తదితర మార్గాల ద్వారా జిల్లాలో ఇప్పటి వరకు 16,806 అర్జీలను స్వీకరించగా వీటిలో 13,000కు పైగా పరిష్కరించడం జరిగిందన్నారు. వీటితో పాటు దీర్ఘాకాలంగా ఉన్న రెవెన్యూ సమస్యలను పరిష్కరించడంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నాయన్నారు. దీనిలో భాగంగా జిల్లాలోని 323 రెవెన్యూ గ్రామాలలో ఈనెల 6 తేది నుండి 2025 జనవరి 8 వరకు జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ సదస్సు లలో సంబంధిత తహాశీల్ధార్, సర్వేయర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్, విఆర్వో హాజరై గ్రామాలకు సంబంధించిన రెవెన్యూ రికార్డులతో అక్కడిక్కడే రెవెన్యు సమస్యలను పరిష్కరిస్తున్నారన్నారు. ఇప్పటికే 172కు పైగా సదస్సులు పూర్తి చేశామని సదస్సులకు 11,304కు పైగా ప్రజలు హాజరై తమ సమస్యలను పరిష్కరించుకున్నారు. జిల్లా వ్యాప్తంగా 605 గ్రామ వార్డు సచివాలయాల ద్వారా ప్రధాన శాఖలకు సంబంధించి 463 ప్రభుత్వ సేవలను స్థానికంగా ప్రజలకు చేరువ చేస్తున్నామని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ కేంద్ర పరిపాలనా సంస్కరణలు, ప్రజా ఫిర్యాదుల విభాగం డిప్యూటీ సెక్రటరీ పార్థసారథి భాస్కర్ కు వివరించారు. రెవెన్యూ సదస్సులలో దీర్ఘకాలంగా ఉన్న సమస్యలను పరిష్కరించిన తీరును వివరిస్తూ విజయవాడ డివిజన్ రూరల్ మండలంలోని గూడవల్లిలో 15 సంవత్సరాలుగా జొన్నలగడ్డ మంగపతి, ఇతర రైతులకు సంబంధించి పరిష్కారం కాని దారి మార్గం వివాదాన్ని, నున్న గ్రామంలో 19 సంవత్సరాలుగా ఉన్న భుక్యా మంగా బాయి సమస్యకు సంబంధించి సరిహద్దులను పరిష్కరించి 21.11 ఎకరాల లబ్దిని చేకుర్చామని, పాతపాడుగ్రామంలో 18 సంవత్సరాలుగా బొల్లడ్ల రవి, గ్రామస్తులకు సంబంధించి వివాదాంగా ఉన్న స్మశానం సరిహద్దు సమస్యను, ఆదే గ్రామంలోని గత రెండు సంవత్సరాలుగా భీమిరెడ్డి శంకర్రెడ్డి ఇతరుకు సంబంధించి వివాదాంగా ఉన్న సరిహద్దు సమస్యను పరిష్కరించినట్లు జిల్లా కలెక్టర్ లక్ష్మీశ డిప్యూటీ సెక్రటరీ పార్థసారథి భాస్కర్కు వివరించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారథ్యంలో ప్రజా సమస్యల పరిష్కారం, పౌరులకి మెరుగైన సుపరిపాలన అందించే క్రమంలో గత ఐదు సంవత్సరాలుగా 2019-24 కాలంలో " ప్రశాసన్ గావ్ కి ఒరే" కార్యక్రమాన్ని చేపట్టి ఈనెల 19 నుంచి 24 వరకూ ప్రశాసన్ గావ్ కి ఒరే క్యాంపెయిన్, గుడ్ గవర్నెన్స్ వీక్ విజయవంతంగా నిర్వహిస్తున్నామని డిప్యూటీ సెక్రటరీ పార్థసారథి భాస్కర్ అన్నారు. తొలుత విజయవాడ రూరల్ గూడవల్లి సచివాలయం-1ను డిప్యూటీ సెక్రటరీ పార్థసారథి భాస్కర్ సందర్శించి సచివాలయం ద్వారా అందుతున్న సేవలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. సమావేశంలో గ్రామ వార్డు సచివాలయ ప్రత్యేక అధికారి పి. జ్యోతి, లైజన్ ఆఫీసర్ రామకృష్ణ ఉన్నారు.

## నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ ఎన్నిక లాంఛనం





**పార్టీ ఆవిర్భావం నుంచి క్రియాశీలకంగా పనిచేసిన కోట వీరబాబు**

**అభినందనలు తెలియజేసిన విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**

**నందిగామ, డిసెంబర్ 21, మేజర్ న్యూస్ :** నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ పదవి కోసం ఎన్టీఆర్ జిల్లా నేతలు ఏకతాటిపైకి వచ్చారు. జిల్లాకు చెందిన సీనియర్ నేత, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కోట వీరబాబుకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యేందుకు, నందిగామ నియోజకవర్గానికి ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ పదవికి మద్దతు పలికిన ఎంపీ కేశినేని చిన్ని, పార్టీ జిల్లా అధ్యక్షుడు నెట్టెం రఘురామ్, ఎమ్మెల్యేలు శ్రీరామ్ రాజగోపాల్, వసంత కృష్ణప్రసాద్, కొలికపూడి శ్రీనివాస్ పాటుగా ప్రాజెక్ట్ పరిధిలో 17 డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్లందరికీ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసారు. శనివారం జలవనరుల శాఖ శిక్షణ కేంద్రంలో జరిగిన సమావేశంలో తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ, కోట వీరబాబు పార్టీ అధికారంలో ఉన్నప్పుడు, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీకి అం డగా నిలిచారని, స్వర్గీయ దేవి నేని రమణ హయాం నుండి నేటి వరకు అనేక కార్యక్రమాలు, పదవులు నిర్వహించి ఈ స్థాయికి చేరుకున్నారన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత వారి సేవలను గుర్తించి నా వంతు సాయం అందించాలని ఈ పదవికి సూచించారు. ఈ నేపథ్యంలో జగ్గయ్యపేట, తిరువూరు, మైలవరం ఎమ్మెల్యేలు అందరూ సహకరించారని, మరిముఖ్యంగా ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) సహకరించారని అందరికీ పేరుపేరున ధన్యవాదాలు తెలిపారు. కోట వీరబాబు భవిష్యత్లో మరన్ని అధిరోహించి భవిష్యత్తులో మరింత ఉన్నతంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీ ఛైర్మన్లు, నందిగామ నియోజకవర్గ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## కార్గో డోర్ డెలివరీ సేవలను వినియోగించుకోండి



**గన్నవరం, డిసెంబర్ 21, మేజర్ న్యూస్ :** ఏపీఎస్ఆర్టీసీ కార్గో లో ఈ నెల 20 నుండి 2025 జనవరి 19 వరకు కార్గో డోర్ డెలివరీ మాసోత్సవం గా నిర్వహించబడుతుంది. రాష్ట్రవ్యాప్తంగా 80 ముఖ్యమైన పట్టణాలలో బస్ స్టేషన్ ను 10 కి.మీ. దూరం లోని ప్రదేశాలకు పార్శిళ్ళు, కొరి యర్ కవర్లు వారి ఇంటి వద్దనే డెలివరీ చేయబడతాయి. అతి తక్కువ ఖర్చుతో 50 కేజీ ల బరువు వరకు ఉన్న పార్శిళ్ళు, కవర్లు కౌంటర్ కు వెళ్ళనవసరం లేకుండానే వారి ఇంటి వద్దకే తీసుకువచ్చి డెలివరీ ఇవ్వబడతాయి. గన్నవరం డిపో పరిధిలో గన్నవరం స్టేషన్, హనుమాన్ జంక్షన్ బస్ స్టేషన్లో డోర్ డెలివరీ బుక్ చేసుకొనే సదుపాయంకలదు. డోర్ డెలివరీకి పార్శిళ్ళు బరువును బట్టి, దూరాన్ని బట్టి ఛార్జీ వసూలు చేయబడతాయి. కావున ఉద్యోగులు, వ్యాపారస్తులు అందరూ ఆర్టీసీ కార్గో ద్వారా తమ పార్శిళ్ళను బుక్ చేసుకొని అతితక్కువ ఖర్చు తో త్వరగా వారి పార్శిళ్ళు, కొరియర్ కవర్లు పంపించి ఆర్టీసీ సేవల ను వినియోగించుకోవలసినదిగా గన్నవరం డిపో మేనేజర్ శివాజీ కోరుచున్నారు.

# ఆర్డీఓ కార్యాలయంలో పోలంపల్లి ప్రాజెక్టు కమిటీ అధ్యక్షుడు ఎన్నిక





**నందిగామ, మేజర్ న్యూస్ :** పోలంపల్లి ప్రాజెక్టు కమిటీ అధ్యక్షుడు ఎన్నికను నందిగామ ఆర్డీఓ కార్యాలయంలో శనివారం నిర్వహించారు. ఈ ఎన్నికలలో ఏకగ్రీవంగా గుమ్మడిదుర్రు గ్రామానికి చెందిన పొన్నం బాలాజి డీసీసీ ఛైర్మెన్‌గా ఎన్నుకోవడం జరిగినది. ఈ కార్యక్రమానికి పెనుగంచిప్రోలు, వత్స వాయి, నందిగామ మండల తెలుగుదేశం పార్టీ నాయకులు రైతులు పాల్గొని వారికి అభినందనలు తెలియజేసారు. అనంతరం నందిగామ శాసనసభ్యు రాలు ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్యని మర్యాదపూర్వకంగా కలవగా వారికి ఘనసత్కారం చేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.



# కోలాహలంగా ఘనంగా వైయస్ జగన్ జన్మదిన వేడుకలు







**కృష్ణలంక, మేజర్ న్యూస్ :** స్థానిక 22వ డివిజన్ లో వైయస్ జగన్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన అభిమానుల సంబరాలతో డివిజనంతా కోలాహలంగా మారింది. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్ పాల్గొన్నారు. ముందుగా వైయస్ జగన్‌కు భగవంతుడి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రార్ధించారు. అనంతరం డివిజన్‌లోని మలేరియా హాస్పిటల్ దగ్గర ఉన్న వైయస్సార్ విగ్రహం వద్ద కేక్ కటింగ్, విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో భాగంగా వైసీపీ నేతలంతా దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి పూలమాల వేయడం జరిగింది. ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్ మాట్లాడుతూ ప్రపంచంలో వైయస్ జగన్‌ని అభిమానించే తెలుగు వారికి నేడు పండగ రోజు. రాజకీయాల్లో ఒక కొత్త ఒరవడిని తీసుకువచ్చిన ధీశాలి, గొప్ప విజనరీ వైయస్ జగన్ జన్మదినం మన అందరికీ నిజమైన పర్వదినం. కార్యక్రమ నిర్వాహకులు, 22వ డివిజన్ కార్పొరేటర్ తాటిపర్తి కొండారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఇంటిలోనూ కుటుంబసభ్యుడుగా ప్రజల ప్రేమాభిమానాలను సొంతం చేసుకున్న ప్రజానాయకుడు వైయస్ జగన్. కోట్లాది మంది అభిమానుల గుండె చప్పుడు, ఆత్మస్థైర్యం వైయస్ జగన్ అన్నారు. గెలుపు ఓటములు కాదు, ప్రజలకు మనం ఏం చేశాము, వారి జీవితాల్లో మార్పులు తీసుకురావడానికి ఎలా వ్యవహరించాము అనేదే ముఖ్యమని పార్టీకి దిశానిర్దేశం చేసిన మార్గదర్శకుడు వైయస్ జగన్ అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, మాజీ డిప్యూటీ మేయర్ ఆళ్ల చల్లారావు, స్టేట్ సోషల్ మీడియా వర్కింగ్ ప్రెసిడెంట్ దొడ్డ అంజి రెడ్డి, డివిజన్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.

## 17వ డివిజన్‌లో మాజీ సీఎం వైఎస్.జగన్ పుట్టినరోజు వేడుకలు





మాజీ ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్ సూచనల మేరకు స్థానిక 17 వ డివిజన్ కార్పొరేటర్ తంగిరాల రామిరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్సీపీ పార్టీ ఆఫీసులో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్‌లోని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** భారతీయ గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామానుజన్ 137వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ గణిత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం గణిత శాస్త్ర విభాగ అధిపతి ముత్యాల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి ఉమారాణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. విద్యార్థిని విద్యార్థులకు మెమరీ టెస్ట్ నిర్వహించి ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఆర్ అంకారావు, డి రత్న కుమారి కళాశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# పోలీసులు నా జీవితాన్ని నాశనం చేశారు

## బాధితుడు దుంప దేవ వరప్రసాద్

**విజయవాడ మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ పోలీసులు తన జీవితాన్ని నాశనం చేశారంటూ బాధితుడు దుంప దేవ వరప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ప్రెస్ క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గాజువాక బి.హెచ్.పి.వి లో జూనియర్ పి.వి ఆపరేటర్ గా పనిచేస్తున్న తనను తప్పుడు కేసులో ఇరికించటం వల్ల తన ఉద్యోగం పోయిందని ఇప్పటికీ తనకు ఉద్యోగం తిరిగి రాలేదని చెప్పారు. నాటి గాజువాక లో ఉన్న బి హెచ్ పి వి లో జూనియర్ సివి ఆపరేటర్ గా పని చేస్తున్న తనను ఓ కేసులో ముద్దాయిగా పోలీసులు చేర్చారని చెప్పారు. 31- 12- 1985 ఆఫీసులో 32,840క్యాష్ పోయిందంటూ ఆఫీస్ సిబ్బంది లోని పి.శ్రీనివాసరావు పై కేసు పెట్టారని ఆ కేసులో తాను సాక్షిగా ఉన్నాను అని చెప్పారు. 4-1-1986న ఆన్ డ్యూటీలో ఉన్న తనను నిర్బంధించి పోలీసులు అరెస్ట్ చేశారని, బెయిల్ పై బయటకు వచ్చానని, విశాఖపట్నం కోర్టు కేసుతో తనకు సంబంధం లేదని తదుపరి ఇన్వెస్టిగేషన్ చేయాలంటూ ఆర్డర్ ఇచ్చిందని తెలిపారు. కేసులో ముద్దాయిగా ఉన్న తనను 1988లో ఉద్యోగం నుండి తొలగించారని, తనకు



సంబంధం లేదని కోర్టు తీర్పు ఇచ్చినా, ఉద్యోగం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు అన్యాయం జరిగిందని, అప్పటినుండి పోరాటం చేస్తూనే ఉన్నానని తెలిపారు. నేషనల్ కమిషన్ ఆఫ్ షెడ్యూల్ ట్రైబ్స్ కి కూడా నివేదించానని, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, విద్యాశాఖ మంత్రి లోకేష్ కు తన బాధను వ్యక్తం చేయగా స్పందించారని చెప్పారు. నారా లోకేష్ స్పందించి విశాఖపట్నం కమిషనరేట్ కి రిఫర్ చేశారని అక్కడ ఎంక్వయిరీ జరుగుతుందని తెలిపారు. తనకు జరిగిన అన్యాయానికి తగిన న్యాయం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.



# ఈవీఎం గోడౌన్ తనిఖీ చేసిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్

**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ ఈవీఎం గోడౌన్ తనిఖీ చేశారు. భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి శనివారం కలెక్టరేట్ సందర్శించి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, రెవెన్యూ అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి కలెక్టరేట్ ఆవరణలో గల ఈవీఎం గోడౌన్ తనిఖీ చేశారు. గోడౌన్ వద్ద సీసీ కెమెరాలు పరిశీలించి, సీసీ కెమెరాలు సర్వేలెన్స్ రూమ్ పరిశీలించారు.రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోడౌన్లు ఓపెన్ చేయించి భద్రపరిచిన ఈవీఎంలు పరిశీలించారు. గోడౌన్ లో భద్రపరిచిన ఈవీఎంలు వాటి వివరాలు జిల్లా కలెక్టర్ ఎన్నికల సీఈవోకు వివరించారు. తనిఖీ సందర్భంగా సంబంధిత రిజిస్టర్లలో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ సంతకాలు చేశారు.డి ఆర్ ఓ కే చంద్రశేఖర రావు, వివిధ రాజకీయ పార్టీలు బిజెపి, టిడిపి, కాంగ్రెస్, సిపిఎం, బీఎస్పీ పార్టీల ప్రతినిధులు పంతం గజేంద్ర, బత్తిన దాసు, కోక ఫణిభూషణ్, కొడాలి శర్మ, బాలాజీ కలెక్టరేట్ ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

# క్రీడా సౌకర్యాలు పెంచుతాం....




**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కృష్ణా విశ్వవిద్యాలయం లో క్రీడా సౌకర్యాలు పెంచడానికి చర్యలు చేపట్టామని ఉపకులపతి ఆచార్య ఆర్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఫిట్ ఇండియా వారోత్సవాలు ప్యాకరించుకుని విశ్వవిద్యాలయ ఎన్ ఎస్ ఎస్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన నాక్ బృందం పర్యటన నేపథ్యంలో విశ్వవిద్యాలయ ప్రాంగణంలో పలు క్రీడా పరికరాలు ఏర్పాటు చేయడం జరిగింది అని చెప్పారు. భవిష్యత్ లో మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. నేటి పరిస్థితుల్లో విద్యార్థులు శారీరిక శ్రమ చేయడం అవసరమన్నారు. రెక్టర్ ఆచార్య ఎంవి బసవేశ్వరరావు మాట్లాడుతూ అంతర్ విశ్వవిద్యాలయ స్థాయిలో కృష్ణా విశ్వవిద్యాలయం ప్రత్యేకత నిలుపుకుంటూ వస్తోందన్నారు.ఎన్ ఎస్ ఎస్ విభాగం సమన్వయకర్త డాక్టర్ ఎం శ్రావణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కె శోభన్ బాబు, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ అధికారులు,అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఉపకులపతి, రెక్టర్, రిజిస్ట్రార్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

# కృష్ణడెల్టా నీటి సంఘాల ప్రాజెక్టు చైర్మన్‌గా దేవబోయిన



**కోడూరు మేజర్ న్యూస్ :** కోడూరు మండల జనసేన పార్టీ కార్యాలయం వద్ద తూర్పు కృష్ణ డెల్టా ప్రాజెక్ట్ చైర్మన్ గా నియమితులైన దేవన బోయిన వెంకటేశ్వరరావు ను జనసేన పార్టీ నేతలు ఘనంగా సత్కరించారు. కోడూరు టౌన్ అధ్యక్షులు కోట రాంబాబు ఆధ్వర్యంలో కృష్ణాపురం వంతెన వద్ద నుండి ర్యాలీ నిర్వహించి స్వాగతం పలికారు ఈ ర్యాలీలో భారీగా బాణాసంచా కాలుస్తూ సంబరాలు చేసుకున్నారు అనంతరం స్థానిక పార్టీ కార్యాలయానికి చేరుకుని దేవబోయిన వెంకటేశ్వరరావును పూలమాల శాలువాతో ఘనంగా సత్కరించారు, ఈ కార్యక్రమంలో మండల జనసేన పార్టీ అధ్యక్షులు మరే గంగయ్యతో పాటు పెద్ద సంఖ్యలో జనసేన నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుండె పోటుతో షేక్ అబ్బీ మృతి



**వీరులపాడు మేజర్ న్యూస్ :** వీరులపాడుమండలం వెల్లంకి గ్రామ సర్పంచ్ తనయుడు షేక్ అబ్బీ శనివారం మధ్యాహ్నం గుండె పోటుతో మరణించడం జరిగింది. వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని గ్రామస్తులంతా ప్రార్థిస్తున్నారు.

## ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు




**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ప్రపంచ శాంతి దూతగా జన్మించిన యేసు అహింస, ప్రేమ, దయ, శాంతి, మార్గాలను మానవాళికి అందించారని తన జీవితమే ఓ మంచి ప్రేరణగా జీవించార ని ముఖ్య వక్తలు ప్రసంగించారు. స్థానిక సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో శనివారం సెమి క్రిస్టమస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. డిసెంబర్ 25 యేసు జన్మదినాన్ని ప్రపంచమంతా ఓ పర్వదినంగా జరుపుకోవడం జరుగుతుందని విద్యార్థులకు సెలవు జనాలు కనుక పాఠశాల లో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తాం అన్నారు. సెమీ క్రిస్మస్ వేడుకల్లో చిన్నారుల ప్రత్యేక దుస్తులు, ప్రదర్శనలు, చూపరులను ఆకర్షించాయి, అనంతరం ఇటీవల నిర్వహించిన వివిధ కాంపిటేషన్లలో విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భట్టిప్రోలు విచారణ గురువులు ఫాదర్ మార్టిన్, సెంటెన్స్ స్కూల్ కరస్పాండెంట్ మేలీ థామస్, ప్రిన్సిపల్ అమలా పుష్పం, వైస్ ప్రిన్సిపల్ మౌని, డాక్టర్ జోసెఫ్ జోవియర్, స్కూల్ అధ్యాపక బృందం, పేరెంట్స్, తదితరులు పాల్గొన్నారు.

## 25వ తేదీన విజయవాడలో మెగా గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** టి ఎస్ఆర్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో, టి ఎస్ ఆర్ గ్రూప్స్ అధినేత తిరుపతి శ్రీనివాసరావు సారథ్యంలో జరిగే మెగా గ్రాండ్ క్రిస్మస్ వేడుకలకు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ ను టి ఎస్ ఆర్ గ్రూప్ చైర్మన్ తిరుపతి శ్రీనివాసరావు ఆహ్వానించారు. స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి 25వ తేదీన సాయంత్రం విజయవాడ జరిగే మెగా గ్రాండ్ క్రిస్మస్ వేడుకలకు పాల్గొవాల్సిందిగా ఆహ్వానించారు. ప్రతి ఏడాది కూడా కోడూరు వేదికగా గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తుండగా ఈ ఏడాది 16వ గ్రాండ్ క్రిస్మస్ వేడుకలను విజయవాడలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టిఎస్ఆర్ గ్రూప్ ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వాక్యోపదే కులు కోట కరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శారీరక దారుధ్యానికి క్రీడలు దోహదం



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** శారీరక దారుధ్యానికి, మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదం చేస్తాయని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. తెలుగుజాతి గుండెచప్పుడు అన్న ఎన్టీఆర్ శత జయంతిని పురస్కరించుకొని విజయవాడ రూరల్ మండలంలోని రాయనపాడులో వాలీబాల్ టోర్నమెంట్ ఏర్పాటు చేశారు. ఈ టోర్నమెంట్ను శాసనసభ్యులు కృష్ణప్రసాదు శనివారం ప్రారంభించారు. ముందుగా అన్న ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. టోర్నీలో పాల్గొన్న క్రీడాకారులను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల పట్ల కూడా మక్కువ చూపాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎంతోమంది ప్రతిభగల క్రీడాకారులు ఉన్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కూడా క్రీడాకారులను ప్రోత్సహిస్తోందని పేర్కొన్నారు. ఎన్టీఆర్ శతజయంతి సందర్భంగా క్రీడాపోటీలు నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. టీడీపీ నాయకులు కాటంనేని పూర్ణచంద్రరావు, ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారి దివ్య మిస్సింగ్ కేసును త్వరగా తేల్చండి

### కృష్ణాజిల్లా మాల మహానాడు అధ్యక్షుడు గోవా గోవర్ధన్



**అవనిగడ్డ. మేజర్ న్యూస్ :** దివిసీమ ప్రాంతంలో సంచలనం సృష్టించిన చిన్నారి దివ్య మిస్సింగ్ కేసును వెంటనే పరిష్కరించి చిన్నారి తల్లిదండ్రులకు ఊరట కలిగించాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు గోవా గోవర్ధన్ డిమాండ్ చేశారు. అవనిగడ్డలో 3 ఏళ్ల దివ్య కనిపించకుండా పోయిన ప్రాంతాన్ని శనివారం గోవర్ధన్ పరిశీలించి మీడియాతో మాట్లాడారు. అన్ని కోణాల్లో దివ్య కేసు దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేశారు. వారం రోజులుగా కనిపించకుండా పోయిన 3 సంవత్సరాల చిన్నారి దివ్య కుటుంబాన్ని ఒక్క రాజకీయ నాయకుడు పలకరించక పోవడం శోచనీయం అన్నారు. గొప్పవాళ్ళ పిల్ల అయితే ఇలాగే వ్యవహరించేవారా అని ప్రశ్నించారు. దివ్య కేసు మిస్టరీని త్వరగా చేదించాలని స్థానికల్లో భయాన్ని పోగొట్టాలని అన్నారు. గత శనివారం నుండి కనిపించకుండా పోతే ఇంతవరకు ఆచూకీ దొరక్కపోవడం ఎవరి తప్పిదమో పోలీసులే చెప్పాలన్నారు. పంట కాలవలో మునిగిందని భావించి ఎస్డిఆర్ఎఫ్ బృందాలతో చేసిన ప్రయత్నాలు కాలయాపన కావడం బాధాకరమని, కిడ్నాప్ కోణంలో దర్యాప్తు వేగవంతం చేయాలన్నారు. సీసీ కెమెరాలు పనిచేయకుండా పోయాయని అందుకే విచారణ ముందుకు సాగడం లేదనే వదంతులు నిజమా కాదా ప్రజలకు తెలపాలని కోరారు. పాప కేసును చేదించ లేకపోతే ఇంకెందరో తల్లి తండ్రుల భయానికి జవాబు చెప్పలేమని అన్నారు. పాప ఆచూకీ కనిపెట్టి పిల్లలకు రక్షణ కల్పించాలని స్థానిక రాజకీయ నేతలు ఈ విషయాన్ని పట్టించుకుని దివ్య కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని దోవా కోరారు.

## నామినేటెడ్ పోస్టుల్లో బీజేపీకి సముచిత స్థానం



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు గడుస్తున్నా ఇప్పటికీ నామినేటెడ్ పోస్టుల్లో బిజెపికి సమిచిత స్థానం లభించలేదని బిజెపి బందరు నియోజకవర్గ ఇన్చార్జి సోడిశెట్టి బాలాజీ రావు ఆవేదన వ్యక్తం చేశారు. బందరు బిజెపి నియోజకవర్గ కార్యాలయంలో శనివారం మీడియా సమావేశంలో సోడిశెట్టి బాలాజీ రావు మాట్లాడుతూ దేవాలయ కమిటీలు, మార్కెట్ యార్డు, తదితర కమిటీల్లో, నామినేటెడ్ పోస్టుల భర్తీలో మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ బాలశౌరి, చొరవ తీసుకుని, బిజెపి పార్టీకి సమన్యాయం చేయాలని డిమాండ్ చేశారు. పార్టీ కోసం నిరంతరం కష్టపడే నాయకులను, కార్యకర్తలను, అసంతృప్తికి గురిచే యరాదన్నారు. ఇప్పటికి కొద్దిమంది మాత్రమే లబ్ధి పొందారని, తనపై నాయకుల నుండి, కార్యకర్తల నుండి తీవ్ర ఒత్తిడి ఉందని తెలిపారు. మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ వల్లభనేని బాలశౌరి, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ రావు చొరవ తీసుకుని, త్వరలో ప్రభుత్వం భర్తీ చేయబోయే నామినేటెడ్ పోస్టుల్లో బిజెపికి సముచిత స్థానం ఇవ్వాలని బాలాజీ రావు కోరారు. సకాలంలో నామినేటెడ్ పోస్టులు భర్తీ చేయకపోతే ప్రజలకే నష్టమని తెలిపారు. వారికి అందించవలసిన సేవలు, సౌకర్యాలు ఎప్పుడు అందుతాయా అని ఆశిస్తారని, ఎదురు చూస్తారని, వారిని నిరాశపరచకూడద న్నారు. కూటమి మూలాలకు దెబ్బ తగలకుండా వెంటనే నామినేటెడ్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు ఇచ్చిన నామినేటెడ్ పోస్టుల్లో బిజెపికి సముచిత స్థానంలభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తామంతా కూటమి ప్రభుత్వ గెలుపు కోసం సమిష్టిగా కృషి చేశామని, ఒక్కొక్క వ్యక్తి 500 నుండి 1000 ఓట్లు వేయించడం జరిగిందని ఈ విషయాన్ని రవీంద్ర, బాలశౌరి, గుర్తించాలని అన్నారు. మంత్రి రవీంద్ర,ఎంపీ బాలశౌరి కార్యకర్తల్లో ఉన్న అసంతృప్తిని తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ధూళిపాళ శ్రీరామచంద్రమూర్తి, జిల్లా నాయకులు పాండురంగారావు తోట రంగనాథ్ సిహెచ్ రామకృష్ణ దింటకుర్తి పద్మజ,ఎన్.గాయత్రి, ఎన్ అమ్మాజీ, రిటైర్డ్ డిఎస్పి శాయన సుశీలరావు, హరికృష్ణ, మత్తే వెంకటేశ్వరరావు, కె.వి.రామారావు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ గణేష్‌ను అభినందించిన ఎమ్మెల్యే కుమార్ రాజా



**పామర్రు డిసెంబర్ 21 మేజర్ న్యూస్ :** కృష్ణా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ గా నియమితులైన వల్లూరుపల్లి గణేష్ ను స్థాని స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా అభినందించారు. శనివారం మచిలీపట్నంలోని కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన ప్రాజెక్టు కమిటీ ఎన్నికల్లో భాగంగా గణేష్ వైస్ చైర్మన్ గా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పామర్రు లోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఆయనను కలిసిన గణేష్ ను ఎమ్మెల్యే అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుమార్ రాజా మాట్లాడుతూ తొలుత గణేష్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ గా నియమితులవుతారని భావించినప్పటికీ పొత్తులో భాగంగా జనసేనకు చైర్మన్ పదవిని ఇవ్వవలసి వచ్చిందన్నారు. అయినప్పటికీ ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన గణేష్ ను ఆయన అభినందిస్తూ రానున్న కాలంలో తూర్పు కృష్ణ డెల్టా ప్రాంతంలోని రైతాంగానికి అవసరమైన సేవలను అందించేందుకు కృషి చేయాలన్నారు. రైతులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా పంట కాలువలు, మురుగు కాలువలు మరమ్మతులు చేపట్టడం ద్వారా రైతుల పక్షపాతిగా ఉన్న ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని కోరారు. రైతు కుటుంబం నుండి వచ్చిన గణేష్ కు రైతుల కష్టనష్టాలు తెలుసని, ఈ పదవికి పూర్తిస్థాయిలో న్యాయం చేస్తారనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. తమ నియోజకవర్గంలోని గణేష్ కు జిల్లా స్థాయిలో ఉత్తమ పదవి లభించడం పట్ల ఎమ్మెల్యే కుమార్ రాజా హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, జిల్లా ఇన్చార్జి మంత్రి కందుల దుర్గేష్ లకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తో పాటు జనసేన పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జ్ తాడిశెట్టి నరేష్, తోట్లవల్లూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వీరపనేని శివరాం, పామర్రు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కుదరవల్లి ప్రవీణ్ చంద్ర, పలువురు తెలుగుదేశం నాయకులు గణేష్ ను పూలమాలలు, శాలువాతో సత్కరించి అభినందించారు. అలాగే పామర్రు డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ గా ఎన్నికైన కొసరాజు వెంకటేశ్వరరావు ను కూడా ఎమ్మెల్యే కుమార్ రాజా, తాడిశెట్టి నరేష్, పలువురు నాయకులు అభినందించారు.

## సిఎన్ఏపిఎస్ ఒలింపియాడ్స్లో పటమట నారాయణ ఒలింపియాడ్ విద్యార్థుల జైత్రయాత్ర !

**విజయవాడ, మేజర్ న్యూస్ :** దేశవ్యాప్తంగా జరిగిన సిఎన్ఏపిఎస్ 2024 – 25 ఫలితాల్లో నారాయణ విద్యార్థులు అద్భుత ప్రతిభతో ఆకట్టుకున్నారు. 6 వ తరగతి నుండి 10 వ తరగతి వరకు నిర్వహించిన ‘ఓ’ సిరీస్లో భాగంగా నిర్వహించిన రీజనల్ ఒలింపియాడ్ ఇన్ మ్యాథమ్యాటిక్స్ (ఆర్.ఓ.యం) లో స్థానిక నారాయణ స్కూల్ విద్యార్థులు మొదటి 100 లోపు ర్యాంకుల్లో 2 మంది స్థానం సాధించారు. స్థానిక పటమట నారాయణా బ్రాంచ్ నుండి 56 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవ్వగా వారిలో 52 మంది జాతీయ స్థాయి లో వివిధ ర్యాంకులు సాధించారు. జాతీయ స్థాయిలో ఇన్ని ర్యాంకులు నారాయణ విద్యార్థులు సాధించటం ఎంతో గర్వకారణమని నారాయణ స్కూల్ ఏ జి మ్ మురళీ కిషోర్.. పేర్కొన్నారు. స్థానిక పటమట నారాయణ స్కూల్ నుండి రికార్డు స్థాయిలో 93% మంది విద్యార్థులు అర్హత సాధించారు. ‘ఓ’ సిరీస్ విభాగంలో మ్యాథ్స్ సబ్జెక్టుపై పరీక్ష నిర్వహించినట్లు తెలిపారు. ఈ ఫలితాల ద్వారా భారతదేశంలో నారాయణే నెం.1 అని మరోసారి నిరూపితమైందన్నారు. జాతీయస్థాయిలో విద్యార్థుల నైపుణ్యాన్ని ప్రోత్సహించడానికి ప్రతి సంవత్సరం సినాప్స ఒలింపియాడ్స నిర్వహించే ఎగ్జామ్కు ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. ఓ సిరీస్ విభాగంలో 3 పరీక్షలు, ఐ సిరీస్ విభాగంలో 5 పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. ఈ ఫలితాల ద్వారా ఒలింపియాడ్ పరీక్షల చరిత్రలోనే నారాయణ ఓ సువర్ణాధ్యాయం లిఖించిందని చెప్పటంలో ఏ మాత్రం అతిశయోక్తి లేదని నారాయణ స్కూల్ ప్రిన్సిపాల్ శామ్యూల్ పేర్కొన్నారు. స్కూల్ స్థాయి పోటీపరీక్షల్లో విజయం కోసం ప్రత్యేకంగా ఒలింపియాడ్ ప్రోగ్రామ్ తో శిక్షణ అందిస్తున్నామన్నారు. ఈ ప్రోగ్రామ్ కోసం ప్రత్యేకంగా అత్యున్నత స్థాయి మెటీరియల్ను రూపొందించామన్నారు. ఇలాంటి అద్భుత ఫలితాలు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను, ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులను, విజయాలకై పాటుపడుతున్న అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందిని ఏజీయం మురళీ కిషోర్,కో ఆర్డినేటర్ ముత్తా రెడ్డి ప్రిన్సిపాల్. శామ్యూల్ ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు.

# విద్యార్థులకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సైకిల్ పంపిణీ



మచిలీపట్నం మేజర్ న్యూస్ : విద్యార్థుల ఉన్నత చదువుల కోసం ఏ విధమైన హామీ లేకుండా ఏడు లక్షల 50 వేల రూపాయలు వరకు రుణాలను మంజూరు చేయటం జరుగుతుందని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటీ జనరల్ మేనేజర్ మనీష్ కుమార్ సింగ్ అన్నారు. శనివారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మచిలీపట్నం లేడీ యాంప్తిల్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో 75 వేల రూపాయలు ఖరీదు చేసే పది సైకిళ్ళు ఉచితంగా విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డీజీఎం మనీష్ కుమార్ సింగ్ మాట్లాడుతూ భవిష్యత్తు విద్యార్థులపై ఉందని విద్యార్థులు యవ్వనంలో చదువుపై దృష్టిని కేంద్రీకరించి ఎదగాలని భారతదేశం యొక్క గొప్పతనం ని ప్రపంచ దేశాలుకి చాటాలని అన్నారు. అమరావతి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటీ జనరల్ మేనేజర్ పంకజ్ కుమార్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా విద్యార్థులకు ఏ విధమైన నగదు లేకుండా జీరో బ్యాలెన్స్ తో ఎస్బిఐ ఖాతాలు ప్రారంభించిందన్నారు. ఎస్ బిఐ ఆధ్వర్యంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. మచిలీపట్నం ఎస్ బిఐ రీజనల్ మేనేజర్ సరిపల్లి సుబ్రమణ్యం మాట్లాడుతూ భారతదేశంలో బ్యాంకింగ్ రంగంలో ఎస్ బిఐ ప్రజలకు సేవలు అందించడంలో ముందుందని అన్నారు. ప్రతి సంవత్సరం తమ బ్యాంకు ద్వారా పలు పాఠశాలలలో కళాశాలలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. మచిలీపట్నం ఎస్బిఐ పరిధిలోని పరిధిలోని పలు బ్యాంకులలో విద్యార్థులకు వ్యాపారస్తులకు సులభ తరంగా రుణాలు మంజూరు చేసి సేవలు అందిస్తున్నట్లు తెలియజేశారు. కృష్ణాజిల్లా ఇంటర్మీడియట్ బోర్డ్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ పి.బి సాల్మన్ రాజు మాట్లాడుతూ ఎస్ బిఐ వితరణతో లేడీ యాంప్తిల్ కళాశాలలో ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు, తల్లి తండ్రి లేని విద్యార్థులను ఎంపిక చేసి వారికి చేయటం అభినందనీయమని ఎస్ బిఐ అధికారులకు కీతాబు అందజేశారు. కృష్ణాజిల్లాలో గుడివాడ ప్రాంతంలో మారుమూల గా ఉన్న కళాశాలలో పేద విద్యార్థులకు కూడా సైకిల్ అందజేయాలని కోరారు. మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు బాలాజీ మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరు పేద విద్యార్థులకు ప్రతిభ కలిగిన వారికి చేయూతను అందించాలని అన్నారు. కృష్ణాజిల్లాలో 55 సంవత్సరాలు చరిత్ర కలిగిన ఏకైక మహిళా జూనియర్ కళాశాల మచిలీపట్నంలో ఉండటం అదృష్టమని అన్నారు. ఈ కళాశాల నుండి రాష్ట్ర స్థాయిలో జాతీయ స్థాయిలో అవార్డులు పొందిన విద్యార్థులలో అనేకమంది ఉద్యోగాలలో స్థిరపడ్డారని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ బి సుందర లక్ష్మి మాట్లాడుతూ సేవా కార్యక్రమానికి మహిళా విద్యార్థుల కళాశాలను ఎంపిక చేసినందుకు స్టేట్ బ్యాంక్ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. తమ కళాశాలలో ఉన్నత విద్యా అర్హతలు కలిగిన అధ్యాపకులతో విద్యార్థులకు చదువును అందిస్తున్నట్లు తెలియజేశారు తమ కళాశాలలో పెరిగిన విద్యార్థుల సంఖ్య బట్టి అదనపు తరగతులు గదులు నియమించవలసిన అవసరం ఉందని అందుకు ఎస్ బిఐ సహకారం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారి లంకి శెట్టి హరినాథ్ బాబు, సురేష్,, మున్వర్, శ్రీనివాస్,విజయశ్రీ, మమత, హిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.

## సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఎప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ, డిసెంబర్ 21, మేజర్ న్యూస్ : పట్టణంలోని ఏపీ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ వారి ఆధ్వర్యంలో కృష్ణ వెన్నెలా మహిళా సైసైటీ (కేవీఎంఎస్)లో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనం గా నిర్వహించారు. ఈ వేడుకల నేపథ్యంలో ఈ ప్రాంతాన్ని శోభా యమానంగా అలంకరించారు. ఈ వేడుకల్లో పాల్గొన్న తంగిరాల సౌమ్య స్థానిక నేతలతో కలిసి పేదలకు కొత్త బట్టలు, బెడ్ షీట్స్ తోపాటుగా న్యూట్రీషియన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ.. కుల మతాలకు అతీతంగా ఘనంగా చేసుకునే పండుగ క్రిస్మస్ అని తెలిపారు. సర్వ మానవాళి సుఖ సంతోషాలతో ఉండాలని, ఆ దేవుని ప్రార్థిస్తున్నానని అని తెలిపారు. ఏసుక్రీస్తు జన్మదినం అతి పెద్ద పండుగ అని తెలిపారు. క్రీస్తు ఆశీస్సులు అందరికీ ఉండాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ పీడీ షీమా, కృష్ణ వెన్నెలా మహిళా సైసైటీ (కేవీఎంఎస్) సిబ్బంది, కూటమి నేతలు కొప్పాకుల(ఏ వన్) శ్రీనివాసరావు,ఇంటిమాల ప్రవీణ, దారెల్లి బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## పూర్వవిద్యార్థి సంఘం ఆధ్వర్యంలో అమ్మవారికి సిడి బండి



పెడన, మేజర్ న్యూస్: బట్ట జ్ఞాన కోటయ్య జిల్లా పరిషత్ హై స్కూల్లో 1975-76 వ సంవత్సరం 10వ తరగతి విద్యాభ్యాసం అభ్యసించిన పూర్వ విద్యార్థులు తమ పట్టణ ప్రజల ఇలవేల్పు గ్రామ దేవత శ్రీ పైడమ్మ అమ్మవారి జాతర మహోత్సవాల సందర్భంగా సిడి బండి ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించామని ఆ సంవత్సరం పూర్వ విద్యార్థులు తెలిపారు. ఈ మేరకు వారు పట్టణంలో గల వైష్ణాలయము నుండి మేళ తాళాలతో మంగళ వాయిద్యాలతో డప్పు వాయిద్యాలతో భారీగా అమ్మవారి సిడి బండి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఒక ప్రకటనలో మాట్లాడుతూ సుమారు 48 సంవత్సరాల తర్వాత తమ బ్యాచ్ పూర్వ విద్యార్థులు అందరం కలిసి అమ్మవారికి అంగరంగ వైభవంగా సిడి బండి కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. ఈ సిడి బండి కార్యక్రమంలో పూర్వ విద్యార్థులందరూ కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఈ సిడి బండి కార్యక్రమానికి సహకరించిన గంగా పార్వతి సమేత శ్రీ అగస్త్యేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్నుసభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థిని విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే కుమార్ రాజా



పామర్రు, మేజర్ న్యూస్ : పామర్రు మండలం కొండిపర్రు శివారు డి.పి. గూడెంలో శనివారం జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకలలో పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. నిర్వాహకులు ఎమ్మెల్యే, ఇతర అతిథులను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పామర్రు నియోజకవర్గ ఇంచార్జ్ తాడిశెట్టి నరేష్, పలువురు సంఘస్తులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను సద్వినియోగపరచుకోండి



పామర్రు డిసెంబర్ 21 మేజర్ న్యూస్ : గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగపరచుకోవాలని మండల నోడల్ అధికారి, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఎం.ఫణి ధూర్జటి విజ్ఞప్తి చేశారు. శనివారం పమిడిముక్కల మండల పరిధిలోని వేల్పూరు గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఆర్.దిలీప్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో ఫణి ధూర్జటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ రికార్డులకు సంబంధించిన ఎటువంటి సమస్యలు ఉన్నా అర్జీల రూపంలో అందించి సమస్యలు పరిష్కరించుకోవాలని కోరారు. ఈ సదస్సులో మండల డిప్యూటీ తహసిల్దార్ కె.జోబాబు, మండల సర్వేయర్, గ్రామ రెవెన్యూ అధికారి, వివిధ శాఖల అధికారులు, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు. వివిధ సమస్యలకు సంబంధించి ఏడు అర్జీలు అందాయని డిప్యూటీ తహసిల్దార్ జోబాబు తెలిపారు.

## కొల్లు రమణకు నివాళులర్పించిన ఎమ్మెల్యే



పామర్రు మేజర్ న్యూస్ : మచిలీపట్నంలో శనివారం జరిగిన రాష్ట్ర మంత్రివర్యులు కొల్లు రవీంద్ర సోదరుడు కొల్లు రమణ పెద్దకర్మ కార్యక్రమానికి పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలోని పలువురు శాసనసభ్యులు తో కలిసి రమణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మంత్రి కొల్లు రవీంద్ర కు, రమణ కుటుంబ సభ్యులకు తన సానుభూతిని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్ రాజా తో పాటు పామర్రు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ తాటిశెట్టి నరేష్, నియోజకవర్గానికి చెందిన పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎన్.ఎస్.పి కమిటీ చైర్మన్‌గా కోట వీరబాబు ఎన్నిక

### శుభాకాంక్షలు తెలిపిన శాసనసభ్యులు కృష్ణప్రసాదు

జి.కొండూరు మేజర్ న్యూస్ : నాగార్జున సాగర్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ గా నందిగామ నియోజకవర్గానికి చెందిన టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కోట వీర బాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. విజయవాడలోని జలవనరుల శాఖ కార్యాలయంలో జరిగిన సమావేశంలో 17 డీసీ కమిటీల చైర్మన్లు ఆయన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మైలవరం శాసన సభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పాల్గొన్నారు. ఎన్.ఎస్.పి కమిటీ చైర్మన్‌గా ఎన్నికైన కోట వీరబాబుకి మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ప్రాంత రైతుల ప్రయోజనాలను రక్షిస్తూ సకాలంలో ఎన్.ఎస్.పి ద్వారా సాగునీటిని వ్యవసాయ భూములకు సరఫరా చేసేందుకు కృషి చేయాలని ఆయనకు శాసన సభ్యులు కృష్ణప్రసాదు సూచించారు. ఎన్.ఎస్.పి చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించి, ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలని ఆకాంక్షించారు. పంటలు సమృద్ధిగా పండి, రైతులు, ప్రజలందరూ సంతోషంగా ఉండాలని కోరారు. ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కొల్లు వెంకటరమణ హఠాన్మరణం చాలా బాధాకరం



జి.కొండూరు మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర సోదరులు కొల్లు వెంకటరమణ ఇటీవల గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. దివంగత కొల్లు వెంకటరమణ సంస్మరణ కార్యక్రమం మచిలీపట్నంలోని వారి స్వగృహంలో శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పాల్గొన్నారు. కొల్లు వెంకటరమణ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన మృతి చాలా బాధాకర మన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థించారు. మంత్రి కొల్లు రవీంద్ర ని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎన్డీఏ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పైడమ్మ తల్లి ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలి

### టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూరగడ్డ వేదవ్యాస్





పెడన, మేజర్ న్యూస్: పెడన పట్టణ ప్రజల ఇలవేలుపు గ్రామదేవత శ్రీ పైడమ్మ అమ్మవారి జాతర మహోత్సవాల సందర్భంగా ఆ తల్లి ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బూరగడ్డ వేదవ్యాస్ అన్నారు. ఈ మేరకు ఆయన అమ్మవారిని దర్శించుకుని పట్టు వస్త్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి తిక్కిశెట్టి వీర వెంకట మోహనరావు, ఉత్సవ కమిటీ సభ్యులు వేదవ్యాస్కు ఆలయ మర్యాదలతో ప్రత్యేక స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వేద వ్యాస్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజారి కార్యక్రమాలు నిర్వహించి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు పట్టణ, మండల ప్రజలకు అందరికీ కూడా ఉండాలని కోరారు. తోట వారి ఆడపడుచు గా దాసువారి కోడలుగా కొంగు బంగారమైన కోరిన కోర్కెలు తీర్చే తల్లిగా అమ్మవారు ఇక్కడ వెలవటం మన ప్రాంత ప్రజల అదృష్టమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం గోపాలరావు, కౌన్సిల్ సభ్యురాలు బల్ల పద్మావతి, మట్ట శివ పావని, టిడిపి నాయకులు తదితరులు ఉన్నారు.

# సాగర్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్‌గా కోట వీరబాబు ఎన్నిక







**ఏక తాటి పైకి వచ్చిన ఉమ్మడి జిల్లా నేతలు**

**పలువురు జిల్లా ఎమ్మెల్యేలు, భారీగా టీడీపీ శ్రేణులు హాజరు**

**మూడు దశాబ్దాలు పైగా క్రియాశీల రాజకీయాల్లో వీరబాబు**

**పార్టీలో కష్టపడ్డ వారికి న్యాయం జరిగిందంటున్న తెలుగు తమ్ముళ్లు**

**నలుగురు ఎమ్మెల్యేల గెలుపులో కీలకపాత్ర**

**టీడీపీ జెండా ఎగరడమే వీరబాబు ఏజెండా**

**భారీ సంబరాలతో ఆనందోత్సవంలో టీడీపీ శ్రేణులు**

**నందిగామ, డిసెంబర్ 21 మేజర్ న్యూస్:** నాగార్జున సాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ చైర్మన్‌గా కోట వీరబాబుని నియమించినందుకు తెలుగుదేశం పార్టీ శ్రేణులు సంబరాలు నిర్వహిస్తున్నారు. విజయవాడలో ఇరిగేషన్ కార్యాలయంలో ఎన్నిక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వీరబాబుకు నందిగామ నియోజకవర్గంలోనే కాకుండా ఉమ్మడి కృష్ణాజిల్లాలో క్రియాశీల రాజకీయాల పాత్ర పోషించారు. మూడు దశాబ్దాలు పైగా తెలుగుదేశం పార్టీలో తన సేవలను కొనసాగించారు. టీడీపీ 1983 ఆవిర్భావంలో యువత నాయకులుగా మొదలుపెట్టిన వీరబాబు రాజకీయ జీవితం 1994లో స్వర్గీయ దేవినేని



వెంకటరమణ ఎన్నికలలో నియోజకవర్గంలో క్రియాశీల పాత్ర పోషించారు. అనంతరం మాజీ మంత్రి దేవినేని ఉమ, స్వర్గీయ తంగిరాల ప్రభాకర్ రావు, ప్రస్తుత ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ల గెలుపు కోసం కృషిచేసి తెలుగుదేశం పార్టీకి సేవలు అందించారు. నందిగామ మార్కెట్ యార్డ్ అత్యధిక సంవత్సరాలు చైర్మన్ గా వ్యవహరించిన కోట వీరబాబు కి ఉంది. అనంతరం జిల్లా, రాష్ట్ర తెలుగు రైతు నాయకుడిగా, ఉమ్మడి కృష్ణ జిల్లా ప్రధాన కార్యదర్శిగా, నందిగామ నియోజక వర్గం పోల్ మేనేజ్మెంట్ ఇంచార్జి, పామర్రు నియోజకవర్గ పరిశీలకునిగా, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి పదవులను అలంకరించారు. సాగర్ ఎడమ కాలువ ప్రాజెక్ట్ పరిధిలో 17 డిస్ట్రిబ్యూటర్ కమిటీలు ఉండగా 13 ఎన్టీఆర్ జిల్లాలో, కృష్ణ ఏలూరు రెండేసి కమిటీలు ఉన్నాయి. నీటి సంఘం ఎన్నికలలో అన్ని కుటమి నాయకులకు ఏకగ్రీవం అయ్యాయి. ఎంపీ,ఎమ్మెల్యేల ఆదేశాల మేరకు సాగర్ ఎడమ కాలువ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ గా కోట వీరబాబు నియమించినట్లు పార్టీ వర్గాలు తెలిపారు.

విజయవాడ లోని జలవనరుల శాఖ రైతు శిక్షణ కేంద్రం లో నాగార్జున సాగర్ ఎడమ కాలువ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్‌గా నా ఎన్నిక ఎకగ్రీవంగా జరిగేందుకు సహకరించిన తెలుగుదేశం రాష్ట్ర పార్టీ నాయకు లకు, కూటమి నాయకులకు, రాష్ట్ర మంత్రులకు, యంపిలకు జిల్లాలోని శాసనసభ్యులకు, జిల్లా పార్టీ నాయకులకు రైతు సంఘాల ప్రతినిధులకు, డిసి చైర్మన్ లకు నాకు అన్ని విధాలుగా సహయ సహకారాలు అందించిన పార్టీ శ్రేణులకు పేరు పేరునా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కోట వీరబాబు కృతజ్ఞతలు తెలియజేశారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు చైర్మన్‌గా ఎకగ్రీవంగా ఎన్నిక కావ డానికి సహకరించిన కూటమి నేతలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయిడుకి, యువనేత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కి ఉప ముఖ్యమంత్రి కోణిదెన పవన్ కుమార్‌కి, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గబాటి పురంధరేశ్వరికి రాష్ట్ర మంత్రులు కోల్లు రవీంద్రకి, కోలుసు పార్ధసారథికి ఇన్‌చార్జ్ మంత్రి సత్యకుమార్ యాదవ్‌కి ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయిడుకి, యంపి లు కేశినేని శివనాధ్‌కి, బాలశౌరికి, పుట్టా మహేష్ యాదవ్‌కి, జిల్లాలోని ఎమ్మె ల్యేలు శ్రీరాం తాతయ్యకి, తంగిరాల సౌమ్యకి, వసంత వెంకట కృష్ణ ప్రసాదుకి, కోలికపూడి శ్రీనివాసరావుకి, యార్లగడ్డ వెంకట్రావుకి, చింతమనేని ప్రభాకర్,"జిల్లా పార్టీ అధ్యక్షులు నెట్టం రఘురాంకి కోనకళ్ళ నారాయణకి, ఓడేటి బుజ్జికి జిల్లా తెలుగురైతు అధ్యక్షులు చెరుకూరి రాజేశ్వరరావుకి పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు.

## ఉన్నం నరసింహారావు

**క్లస్టర్ ఇంచార్జి,**
**సీనియర్ టీడీపీ నాయకులు**



ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్‌గా కోట వీరబాబుని నియమించడం సంతో షంగా ఉంది. మూడు దశాబ్దాలు పైగా తెలుగుదేశం పార్టీకి ఎనలేని సేవలు చేశారు. వారి కష్టాన్ని గుర్తించి నేడు అధిష్టానం గుర్తించి పదవి ఇవ్వడం పట్ల తెలుగు తమ్ముళ్ల సంబరాలు నిర్వహిస్తున్నారు.

## దాసరి ఏసుప్రభు

**సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు**



ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ గా ఎన్నికైన కోట వీరబాబుకు హృదయపూర్వక శుభాకాంక్షలు. గతంలో మా గ్రామం తొర్లపాడు అభివృద్ధికి వీరబాబు ఎంతో సహకరించారు. స్వర్గీయ దేవినేని వెంకటరమణ, దేవినేని ఉమామహేశ్వరరావు, స్వర్గీయ తంగిరాల ప్రభాకర రావు, ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య ల ఎన్నికలలో గెలుపు కోసం వీరబాబు ఎంతగానో కృషి చేశారు.

## మేకల సుధాకర్

**చందర్లపాడు మండల టీడీపీ అధ్యక్షులు**



ఎల్లప్పుడు తెలుగుదేశం జెండా ఎగరాలని తపించే పెద్దలు కోట వీరబాబుకు ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ పదవి రావడం మా చందర్లపాడు మండలం పార్టీ శ్రేణుల తర పున వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు. కష్టపడ్డ వారికి పార్టీలో కచ్చితంగా గుర్తింపు ఉంటుంది అని చెప్పడానికి ఇదే ఉదాహ రణ.. ఎమ్మెల్యే ఎంపీల వద్ద నుంచి నిధులు తీసుకువచ్చి చందర్లపాడు మండల అభివృద్ధిలో వీరబాబు ఎంతో కృషి చేశారు. వారు మరిన్ని ఉన్నత పదవులను అలంకరించాలని ఆశిస్తున్నాను.

## బొందల రామకృష్ణ

**జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి**



మా రాజకీయ గురువర్యులు పెద్దలు కోట వీరబాబుకు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ వెనుక అవడం చాలా ఆనందంగా ఉంది. వారికి మా హృదయపూర్వక శుభాకాంక్షలు. అధికారమైన ప్రతిపక్షమైన ఎల్లప్పుడూ పార్టీ శ్రేయస్సు కోసం సేవలందించడమే వీరబాబు నైజం. ఎన్నికల సమయంలో పోల్ మేనేజ్మెంట్ తనదైన శైలిలో వ్యవహరించి గెలుపునకు ఎంతగానో కృషి చేస్తారు. ఆయన ఆదేశాల మేరకు నిధులు తీసుకొచ్చి మా చందర్లపాడు గ్రామం ఎంతగానో అభివృద్ధి చెందింది.

## మార్కపుడి వరకుమార్

**నందిగామ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు**



బడుగు బలహీన వర్గాలకు అభివృద్ధికి తపించే మా నాయకుడు కోట వీరబాబుకు ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ పదవి రావడం ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు చాలా ఆనందంగా ఉంది. జండా మోసిన వారికి, కష్టపడ్డ వారికి తెలుగుదేశం పార్టీలో కచ్చితంగా మంచి స్థానం ఉంటుంది.దశాబ్దాల కాలం పార్టీకి ఎనలేమి సేవలు నిర్వహించి, గతంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ గా, రైతు సంఘం నాయకులుగా పనిచేసిన వీరబాబుకు ఈ చైర్మన్ పదవి రావడం రానున్న రోజుల్లో సాగర్ కాలువల అభివృద్ధికి కృషి చేస్తారని ఆశిస్తున్నాను.

# ఏకగ్రీవంగా ఎన్నికైన పోలంపల్లి ప్రాజెక్టు కమిటీ అధ్యక్షుడు, ఉపాధ్యక్షులను అభినందించిన ఎమ్మెల్యే తాతయ్య



**నందిగామ, మేజర్ న్యూస్ :** పోలంపల్లి ప్రాజెక్టు కమిటీ అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నికైన గుమ్మడిదుర్రు గ్రామ నీటి సంఘం అధ్యక్షులు పొన్నం బాలాజీ, ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన పల్లగిరి నీటి సంఘం అధ్యక్షులు చిట్లూరి మౌలేశ్వరరావును జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్(తాతయ్య) అభినందించారు.

ఈ కార్యక్రమంలో వేగినేటి గోపాల కృష్ణమూర్తి, తోట నాగమల్లేశ్వరరావు, యార్లగడ్డ విశ్వనాథం, పొన్నం నరసిం హారావు, పద్మాల వెంకటేశ్వర్లు, నలజాల రాజు, బత్తిన రవి,గాడిపర్తి శ్రీనివాస రావు, వేల్పుల బిక్షాలు, దేవినేని శ్రీనివాసరావు, కృష్ణారెడ్డి, ఉప్పుకొండూరు గురు ప్రసాద్, మల్నీడి ప్రసాద్, మన్నేపల్లి వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు **ఎన్.వెంకట్,** ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999